# రాజకీయ కుట్రతోనే కేటీఆర్‌పై కేసు



జోగిపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

అందోల్, డిసెంబర్ 20 : ఈ ఫార్ములా రేసుతో హైదరాబాద్ ఈమేజ్‌ను మరింత పెంచిన మాజీ మంత్రి కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించి అక్రమంగా కేసు పెట్టిందని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సార శ్రీధర్ ఆరోపించారు. శుక్రవారం అందోల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఏ ఎంసీ మాజీ చైర్మన్ నాగభూషణం, మాజీ అధ్యక్షుడు వెంకటేశం, నాయకులు మొగులయ్య, ఖాజ పాషా, సంతోశ్, షకీల్, బీర్ల శం కర్, అశోక్, గోరే, దుర్గేశ్, బాబాఖాన్ పాల్గొన్నారు.

**అందోల్‌లో..**

అందోల్, డిసెంబర్ 20 : ఈ ఫార్ములా రేస్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదు చేశారని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ధ్వజమెత్తారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుండడంతోనే సీఎం కేటీఆర్‌పై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ సర్కారు ప్రజా పాలన అందిచడంపై దృష్టి పెట్టాలని సూచించారు.

**గుమ్మడిదలలో..**

గుమ్మడిదల, డిసెంబర్ 20 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ధైర్యంగా ఎదుర్కోనలేకనే రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై ఈ-కార్ రేస్ వ్యవహారంలో అక్రమంగా కేసులు పెట్టడంపై ఆయన స్పందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. స ర్కారు ఎన్ని కేసులు పెట్టిన ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా అక్రమకేసులు పెట్టడం మానుకొని ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని హెచ్చరించారు.

**మునిపల్లిలో..**

మునిపల్లి,డిసెంబర్ 20 : అధికారం ఉందని ఇష్టానుసారంగా విర్రవిగితే చూస్తూ ఊరుకునేది లేదని బీఆర్ఎస్ మునిపల్లి ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడ్డారు.మండల పరిధిలోని బుధేరా చౌరస్తాలో స్థానిక విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పడిపూజలో మాజీ ఎమ్మెల్యే పూజలు



పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


నారాయణఖేడ్, డిసెంబర్ 20 : సిర్గాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సంజీవ్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ అధ్యక్షుడు యాదవరావు, ఎంబీఆర్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు కిరణ్‌రావు, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

**వివాహ వేడుకల్లో..**

నిజాంపేట్, డిసెంబర్ 20 : పలు శుభ కార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మహరెడ్డి భుపాల్‌రెడ్డి శుక్రవారం సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండల పరిధిలోని శాకాపూర్ గ్రామానికి చెందిన సమ్మి ఎల్లయ్య కుమారుడి వివాహావేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మండల వైస్ ఎంపీపీ సీఎచ్ సాయిరెడ్డి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు వద్దు.. గ్రామపంచాయతీలు కావాలి

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు, నాయకులు



గుమ్మడిదలలో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

గుమ్మడిదల, డిసెంబర్ 20 : గుమ్మడిదలను మున్సిపాలిటీగా మారుస్తామని అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించడంతో మండల ప్రజలు, రైతులు భగ్గుమంటున్నారు. గ్రామపంచాయతీలుగానే ఉంటేనే గ్రామీణప్రాంతాల ప్ర జలకు న్యాయం జరుగుతుందని మండల రైతులు, ప్రజలు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీ వద్దు - గ్రామపంచాయతీగానే ఉండాలని గుమ్మడిదల గ్రామానికి చెందిన రైతులు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రైతు సంఘం నాయకులు, ప్రజలు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు మందబల రాంరెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, రైతులు పడమటి లక్ష్మారెడ్డి, బుచ్చగారి బాల్‌రెడ్డి, అమ్మగారి సదానందరెడ్డి, యాడారంసంజీవరెడ్డి, రమక్కపేట రాంరెడ్డి, పోచుగారి పెంటారెడ్డి, కాలకంటి లక్ష్మారెడ్డి మా ట్లాడారు. పంచాయతీ పాలకులు గ్రామపంచాయతీలుగా ఉంటేనే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటామన్నారు. పంచాయతీల పరిధిలో యూజీడీ పనులు, సీసీ రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్య సమస్యలు, మౌలిక సమస్యలు పరిష్కరించవచ్చు. పంచాయతీల పాలన వల్ల ప్రజలకు పాలన సౌలభ్యం అందుబాటులో ఉంటుంది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ ఏర్పాటును వెకుక్కకు తగ్గాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు.

**పన్నులతో నడ్డివిరిచేందుకే..**

పన్నులతో పేదప్రజల నడ్డివిరిచేందుకే కాంగ్రెస్ సర్కార్ మున్సిపాలిటీ చేస్తామని కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుమ్మడిదల మండలంలోని గ్రామాలను గ్రామపంచాయతీలు గానే కొనసాగించలని డిమాండ్ చేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

మున్సిపల్ చైర్ పర్సన్ రోజాబాల్‌రెడ్డి



వైఎస్సార్ కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న చైర్ పర్సన్ రోజా బాల్ రెడ్డి

బొల్లారం డిసెంబర్ 20 : మున్సిపాలిటీలో విడతల వారీగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను రోజా బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఏడో వార్డు వైఎస్సార్ కాలనీలో ఆమె పర్యటించారు. వార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించా రు. అనంతరం స్థానికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, కౌన్సిలర్ సతీశ్, స్థానికులు వీ రారెడ్డి, రఘునాథరెడ్డి, రాజు, ముక్తర్, ఆది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు కాపీలు కార్యాలయంలో సమర్పించాల్సిన అవసరం లేదు..

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 20: ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తు కాపీలను జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సమర్పించాల్సిన అవసరం లేదని ఆ శాఖ జిల్లా అధికారి దేవుజా శుక్రవారం తెలిపారు. కుట్టు మిషన్ కోసం tgobmms.cgg.gov.in వెబ్‌సైట్‌లో తమ దరఖాస్తులను నమోదు చేసుకుంటున్న అభ్యర్థులందరూ దరఖాస్తులు అందించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా స్ప ష్టం చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

కలెక్టర్ వల్లూరి క్రాంతి



రంజోల్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

జహీరాబాద్, డిసెంబర్ 20 : కళాశాల, పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. శుక్రవారం జహీరాబాద్ మండలంలోని రంజోల్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాల, పాఠశాలలో వంటకు ఉపయోగించే నిత్యావసర సరుకులపై కాల పరిమితి గడువు ఉందో లేదోనని పరిశీలించారు. తాజా కూరగాయలతో మెనూ ప్రకారం వంట చేసి విద్యార్థులకు పెట్టాలని సూచించారు. వంటశాల ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వసతి గృహాల పరిసరాల్లో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారం లేకుండా పరిసరాలను శుభ్రంగా చేసుకోవాలని ఆదేశించారు. ఆనంతరం విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల, పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆనంతరం గ్రామంలోని ఇందిర ఇండ్ల సర్వేను పరిశీలించారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి రోజు నిర్దేశించిన లక్ష్యం మేరకు ఎన్యూమరేటర్లు సర్వేను పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని తెలిపారు. ఆమె వెంట ఆర్డీవో రాంరెడ్డి, మం డల తహసీల్దార్లు రవీందర్, మున్సిపల్ కమిషనర్ ఉమమహేశ్వర్‌రావు, మండల ప్రత్యేకాధికారి భిక్షపతి, మండల అభివృద్ధి అధికారులు ఉన్నారు.

## 'డయల్ యువర్ డీఎం' వినతులను పరిశీలిస్తాం



డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్న డీఎం మల్లేశయ్య

నారాయణఖేడ్, డిసెంబర్ 20 : డయల్ యువర్ డీఎం కార్యక్రమం ద్వారా స్వీకరించిన వినతులను పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య తెలిపారు. శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమం లో భాగంగా కంగ్టి తడ్కల్ మీదుగా హైదరాబాద్‌కు బస్సు నడపాలని, కంగ్టి నైట్‌హాల్ట్ బస్సు సేవలను పునరుద్ధరించాలని, రాంసాన్ పల్లి స్టేజీలో బస్సులు ఆపాలని కోరినట్లు తెలిపారు. మోర్గి మీదుగా బీదర్‌కు నడుపుతున్న బస్సు 15 రోజులుగా నడపడం లేదని తిరిగి కొనసాగించాలని, కల్హేర్ మీదుగా నిజాంసాగర్‌కు బస్సు నడపాలని ప్రజలు చేసిన విజ్ఞప్తులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి



అవగాహన కల్పిస్తున్న కో-ఆర్డినేటర్లు షబానా పర్వీన్,గాయత్రి

రాయికోడ్, డిసెంబర్ 20 : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఆడపిల్లలను చిన్నచూపు చూడకుండా వారికి పరిపూర్ణమైన అవగాహన వచ్చేలా కృషి చేయాలని వాయిస్ ఫోర్‌గర్ల్స్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్లు షబానా పర్వీన్, గాయత్రి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఉన్న కస్తూర్బాగాంధీ పాఠశాలలో ఈ నెల 13వ తేదీ నుంచి వాయిస్ ఫోర్ గర్ల్స్ అనే ఎన్‌జీవో సంస్థ వారు బాలికల ఆరోగ్యం, చదువు, భవిష్యత్‌లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాజంలో బాల్యవిహాలను జరగకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అరికట్టాలన్నారు. ఈ సమావేశంలో కేజీబీవీ ప్రిన్స్‌పాల్ దీపిక, క్యాంప్ కో-ఆర్డినేటర్లు రుక్మిణి దేవి, రాజేశ్వరి ఉన్నారు.

## పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



పార్కు స్థలంలో నిర్మించిన గదిని కూల్చివేస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది

బొల్లారం, డిసెంబర్ 20 : పార్కు స్థలా న్ని ఆక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలకు దిగారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్ కాలనీ సర్వే నెంబర్ 284లో గల పార్కు స్థలంలో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతులకు విరుద్ధంగా గది నిర్మాణాన్ని చేపడుతున్నారని అందిన విశ్వసనీయ సమాచారం మేరకు టౌన్ ప్లానింగ్ మున్సి నవీన్ కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. అక్రమ నిర్మాణంగా గుర్తించిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది జేసీబీతో కూల్చివేతలు చేశారు. ప్రభుత్వ స్థలాలు పా ర్కుల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి మందలించిందని కొడుకు ఆత్మహత్య

గుమ్మడిదల, డిసెంబర్ 20: కొడుకును పని చేసుకొని బతకాలని మందలించడంతో మనస్తాపానికి గురైన యువకుడు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గుమ్మడిదల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.. మెదక్ జిల్లా నర్సాపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట బుజ్జి తన కూతురు, కొడుకుతో కలిసి బతుకుదెరువు కోసం బొంతపల్లి పారిశ్రామికవాడకు వచ్చి జీవనం సాగిస్తున్నారు. తల్లి బుజ్జి కూతురుకు వివా హం చేసింది. కొడుకు సురేశ్ (19) కొంత కాలంగా ఎలాంటి పని చేయకుండా తిరుగుతున్నాడు. 19తేదీన రాత్రి 7 గంటల ప్రాంతంలో మద్యం తాగిన కొడుకును చూసి కోపగించుకున్నది. ఇద్దరు కలిసి భోజనం చేసిన తర్వాత నిద్రకు ఉపక్రమించారు. రాత్రి 10 తర్వాత సురేశ్ ఇంటి తలుపులు పెట్టుకొని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకున్నాడు. ఇది గమనించిన తల్లి చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులను పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి చూసేసరికి అప్పటికే మృతిచెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తవ్వారు..వదిలేశారు

ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు



హత్నూర-దౌల్తాబాద్ ప్రధాన రహదారి పక్కన తీసిన కాల్వ

హత్నూర, డిసెంబర్20 : మండల కేంద్రమైన హత్నూర ఐటీఐ కాలనీ నుంచి దౌల్తాబాద్ వరకు ప్రధాన రహదారిపక్కన ఫైబర్‌కేబుల్ వైర్ల ఏర్పాటు కోసం భూమిలో నుంచి అయిదుఫీట్ల లోతుతో అక్కడక్కడా కాల్వలు తవ్వి వదిలేశారు. తవ్వకాలు జరిపి ఫైబర్ కేబుల్‌వైర్లు ఏర్పాటుచేసి తిరిగి పూడ్చాల్సిన కాంట్రాక్టర్ నెలరోజులు గడుస్తున్నా ఎక్కడిగుంతలు అక్కడే వదిలిపెట్టడంతో రోడ్డుగుండా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరగా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులపై ప్రత్యే దృష్టి పెట్టాలి



కంకోల్ జిల్లా పరిషత్ పాఠశాలలో మధును అభినందిస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

మునిపల్లి, డిసెంబర్ 20 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఒకటో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. శుక్రవారం మండలంలోని కంకోల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు ముందుగ ఒకటో తరగతిలో చేరిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి చదువులో రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఇప్పటి నుంచే గ్రాంథాయాలల్లో పుస్తకాలు చదివించే అలవాటు చేయాలన్నారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ముందుగానే ఓ లక్ష్యం పెట్టుకొని ఆలక్ష్యం దిశగా సాగాలని కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యాధిరి వెంకటేశ్వర్లు, మునిపల్లి మండల ప్రత్యేక అధికారి రామాచారి, మునిపల్లి ఎమ్ఈవో బిమ్‌సింగ్,ఎంపీడీవో హరినందన్ రావు తదితరులు ఉన్నారు.

**మంచిగా చదువుకో.. అండగ నేనుంటా**

మధు మంచిగా చదువుకో.. నీకు చదువు పరంగా ఏదైనా అవసరం వస్తే నేనున్నాను అంటు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థికి భరోసా ఇచ్చారు. శుక్రవారం మండలంలోని కంకోల్‌లో పలు కార్యాక్రమాల్లో పర్యటించిన కలెక్టర్ స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. నేటి సమాజంలో అన్నీ ఉన్నా చదువుకునేందుకు ముందుకు రాని ఈ రోజుల్లో.. కాళ్లు, చేతులు లేకున్నా పదో తరగతి చదువుతున్న మధును కలెక్టర్ అభినందించారు. మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

జహీరాబాద్, డిసెంబర్ 20 : ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏకసభ్య కమిషన్ చైర్మన్ డాక్టర్ షమీమ్ అక్తర్‌ను మాదిగ సంఘం నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణలో మాదిగ జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు వాటా దక్కేలా రిజర్వేషన్ వర్గీకరణ చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీశ్ మాదిగ, మేరీ మాదిగ, తదతరులు పాల్గొన్నారు.

## బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి



బాలింతలకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త హేమలత

జహీరాబాద్, డిసెంబర్ 20 : బాలింతలు, గర్భిణులు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జహీరాబాద్ డీడీఎస్-కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త హేమలత అన్నారు. శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు సమతుల్య పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీడీఎస్-కేవీకే సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు పాల్గొన్నారు.

## ఉర్సులో కుస్తీ పోటీల జోష్



కుస్తీ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై, దర్గా కమిటీ సభ్యులు

కోహీర్, డిసెంబర్ 20 : కోహీర్ పట్టణంలోని హజ్రత్ మౌలానా మోహీజొద్దీన్ తుర్కి దర్గా 766వ ఉర్సు సందర్భంగా కుస్తీ పోటీలను నిర్వహించారు. శుక్రవారం దర్గా ఆవరణలో తెలంగాణతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కు చెందిన మల్లయోధులు తలపడ్డారు. చిన్నల నుంచి పెద్దల వరకు మల్లయోధుల మధ్య పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉర్సులో మాజీ ఎంపీపీ, కమిటీ అధ్యక్షు డు శౌకత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎజాజ్‌బండారీ, మాజీ వైస్ ఎంపీపీ శాకీర్‌అలీ ఉన్నారు.

## బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

రామచంద్రాపురం, డిసెంబర్ 20 : బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ని మున్సిపల్ మహిళా సిబ్బంది, కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో ఏఐ జీ దవాఖాన వారు ఉచితంగా మున్సిపల్ మహిళా కార్మికుల కోసం బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు వైద్యులు అందుబాటులో ఉంటారని చెప్పారు. 40 ఏండ్లు పైబడిన మహిళలు స్క్రీనింగ్ టెస్ట్‌కి అర్హులని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

# ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్టు



రాయికోడ్ : పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు అయిన ఆటో డ్రైవర్లు



హత్నూర : ఆటోడ్రైవర్లను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు



నారాయణఖేడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లు



రామచంద్రాపురం : పోలీస్‌స్టేషన్‌లో అరెస్టు అయిన ఆటో డ్రైవర్లు

ఆటోడ్రైవర్ల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు శుక్రవారం సంగారెడ్డి జిల్లాలో ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

- సంగారెడ్డి జిల్లా నెట్ వర్క్, నమస్తే తెలంగాణ, డిసెంబర్ 20

## తగ్గిన చలి తీవ్రత

జహీరాబాద్, డిసెంబర్ 20 : వారం రోజులగా ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేసిన చలి తీవ్రత కాస్త తగ్గింది. శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లిలో 17.8, న్యాల్‌కల్‌లో 17.9, సత్వార్‌లో 19.2, మల్చేల్మాలో 19.5, జహీరాబాద్‌లో 19.9, ఝరాసంగంలో 20.0, కోహీర్‌లోని దిబ్బలో 20.3, అల్గోల్‌లో 20.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఆకాశంలో మేఘాలు కమ్ముకొని ఉండడంతో చలి తీవ్రత కాస్త తగ్గిపోవడంతో ప్రజలకు ఉపశమనం లభించింది.

## పంచాయతీగా సంగం(కే)ను ఏర్పాటు చేయాలి



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ఝరాసంగం, డిసెంబర్ 20 : మండల పరిధిలోని సంగం(కే) గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు శుక్రవారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. తుమ్మన్‌పల్లి గ్రామ పంచాయతీ కా ర్యాలయంలో డీఎల్పీవో అమృత, ఎంపీడీవో సుధాకార్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేసి గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించారు. గ్రామానికి చెందిన ప్రజలు తుమ్మన్ పల్లి పంచాయతీలో తమ మా గ్రామాన్ని నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామ సభలో ఎక్కువ మంది తీర్మానం చేశారు. గ్రామ సభలో ఎంపీవో శ్వేత, గ్రామ ప్రత్యేక అధికారి హర్షవర్ధన్ రెడ్డి, ఇంచార్జి పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్ కుమార్, గ్రామస్తులు ఉన్నారు.

## నాణ్యమైన విద్య అందించాలి

నాగల్‌గిద్ద, డిసెంబర్20 : సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఎంఈవో మన్మధ కిశోర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు సమీక్ష నిర్వహించారు. పాఠశాలలో ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు శంకర్, హిరామణి, రవీందర్ ఉన్నారు.

## అమ్మకు ప్రతి రూపంగా మొక్క నాటాలి

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 20: ప్రతి ఒక్కరూ అమ్మకు ప్రతి రూపంగా ఒక మొక్కను నాటాలని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణా భాయి విద్యార్థులకు సూచించారు. శుక్రవారం కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కేనామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ శిల్పావతి పాల్గొన్నారు.

## ఏఆర్‌టీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 20 : జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఏఆర్‌టీ సెంటర్‌లో మెడికల్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శుక్రవారం సూపరిండెంటెండ్ డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. అయితే సంబంధిత పోస్టు పూర్తిగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉంటుందని, బదిలీలు ఉండవని స్పష్టం చేశారు. ఆసక్తిగల అభ్యర్థులు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



చిన్నారిని ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

మునిపల్లి, డిసెంబర్ 20 : మండలంలోని బొడపల్లి మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ కూతురు పుట్టు ఒల్లే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. మాజీ జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్, నాయకులు సాయికుమార్, శశికుమార్ , శివశంకర్, నగేశ్, బక్కన్న, సురేశ్, తదితరులు ఉన్నారు.

## గుంతల పూడ్చివేత

ఝరాసంగం, డిసెంబర్ 20 : వాహనదారుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఝరాసంగం ఎస్సై నరేశ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని మాచనూర్ గ్రామ శివారు నుంచి మండల కేంద్రం వరకు రోడ్డుపై ఉన్న గుంతలను గుర్తించి సిబ్బందితో కలిసి కంకర, డాంబర్ వేసి మరమ్మతులు చేయించారు. పలువురు వాహనదారులు ఎస్సైపై ప్రశంసలు కురిపించారు.



రోడ్డు మరమ్మత్తులు చేయిస్తున్న ఎస్సై నరేశ్